# నాగార్జున సిమెంట్

## వినియోగదారులకు సువర్ణావకాశము.

అడ్వాన్సు బుకింగ్ మరియెన్నో లాభాలు

1. మీకు కావలిసిన రోజున కావలసినంత సిమెంటు.
2. సిమెంట్ ధర పెరిగిన పక్షంలో పెరిగిన మొత్తం (టాక్సులు మినహా) మీరు చెల్లించనవసరము లేదు.
3. ధర తగ్గిన ఎడల (పన్నులతో సహా) తగ్గిన ధరకే సప్లై చేయబడును.
4. మీరు డిపాజిట్ చేసిన మొత్తముపై 15% వడ్డీ చెల్లించబడును.
5. మీ దగ్గరలోనున్న మా ఆథరైజుడు స్టాకిస్టులద్వారా తీసుకోవచ్చును. దగ్గరలో మా స్టాకిస్టులు లేని ఎడల నేరుగా ఫ్యాక్టరీ నుంచి కూడ తీసుకోవచ్చును.
6. 31.12.'86 లోపల ఏకారణము చేతనైనా మీరు సిమెంట్ తీసుకోలేక పోతే మీడిపోజిట్ వడ్డీతో సహా వాపసు చేయబడును.

## మీరు చేయవలసిందల్లా

1.1.86 నుండి 31.12.86 లోపల మీరు కొనదలుచుకొన్న సిమెంటు మొత్తం విలువలో 50% 6,000 రూ.లు తక్కువ కాకుండగ 30.4.86 తేదీ లోపల కంపెనీ పేరున డ్రాఫ్టుద్వార చెల్లించవలెను.

వివరములకు మీదగ్గరలోనున్న మాస్టాకిస్టులను గాని య్రాకింది మా ఆఫీసుల వద్ద కాని సంప్రదించండి.

రీజినల్ ఆఫీసు :
నాగార్జున సిమెంట్సు లిమిటెడ్
ఈనాడు వద్ద, బందర్ రోడ్డు
విజయవాడ - 520 014.
ఫోన్ - 52660.

హెడ్ ఆఫీసు :
నాగార్జున సిమెంట్సు లిమిటెడ్
ఎఫ్. 1-300/బి, 1వ ఫ్లోర్, అశోకనగర్,
హైదరాబాద్ - 500 020.
ఫోన్సు - 61006, 67481, 67482.


# కాలమ్ దాటని కథ

తమ్ముడు రాంగ్ పార్కింగ్‌చేసి సైకిల్ని రక్షకభటుల పరం చేయడంతో ఆఫీసునుంచి లెఫ్ట్‌రైట్ కొడుతూ ఇంటికొచ్చి అలసటతో నిస్సత్తువగా కుర్చీలో కూలబడ్డాను.

'ట్రింగ్ ట్రింగ్...... ట్రింగ్ ట్రింగ్' అదేపనిగా ఫోను మోగటం ప్రారంభించింది. "ఇంటికి రావడం పాపం. క్షణం కుదురుగా వుండనీయదు వెధవ ఫోను. పైగా యాభైశాతం రాంగ్ నంబర్లే"–విసుక్కుంటూనే హలో అంటూ ఫోనందుకున్నాను.

"చక్రరావు నువ్వేనా?" కరుగ్గా వినవచ్చింది అవతలినుంచో కంఠం.

"ఆ... నేనేనండీ. ఏం కావాలి? మీరెవరు?"

"వెధవ్వేషాలెయ్యకు! నీకూ పెళ్ళికావలసిన ఓ చెల్లెలుందన్న సంగతిమర్చిపోయి నట్టున్నావ్!"

అవాక్కయిపోయాను. తేరుకోడానికి ఓ నిముషం పట్టింది నాకు. రోషం ముంచుకొచ్చింది.'తలాతోకా లేకుండా ఏమిటీ వెధవ్వాగుడూ వీడూను. అసలు వీడెవడు? నేనేదో తప్పుచేసినట్టు నాకు నీతులు చెబుతున్నాడు!'

"ఇక నటించకు. నా ఇంట్లోకొచ్చింది గాకుండా నా కూతురి చేయి పట్టు కుంటావా. ఎన్ని గుండెలు రా నీకు! పరువునష్టం దావా వేసి జైలు వూసలు లెక్కపెట్టించేవాణ్ణి. బంధువ్వికాబట్టి బతికిపోయావ్! తీరిగ్గా తేరుకుని క్షమాపణ చెప్పు. రాసుకో ఫోన్ నంబరు 3477"–క్లిక్‌మని ఫోన్ పెట్టేసిన చప్పుడు.

అప్పుడే వంటగదిలోంచి చీరచెంగుకు చేతులు తుడుచుకుంటూ హాల్లోకొచ్చిన

## హలో హలో ఓ అమ్మాయి!

అమ్మ "ఎవర్రా అబ్బాయ్!" అంటూ అడిగింది.

"ఏముంది? ముక్కూ మొహం తెలియని వెంచాగాడెవడో పనీపాటాలేక ఊరికే అరుస్తున్నాడు. నేను తన కూతురిచేయి పట్టుకున్నానట. అందుకని తనకు ఫోను చేసి క్షమాపణ చెప్పుకోవా లట. పెద్ద రాజకీయ నాయకుడిలా నోరూ వీడూను" అంటూ విషయమంతా వివరించాను.

"త్రీ ఫోర్ డబల్ సెవనా!" ఆశ్చర్యపోయింది. "మీ మామయ్యరా! అయినా నీతో అలా ఎందుకు మాట్లాడతాడు? పైగా కాబోయే అల్లుడివి. సరిగ్గా ఫోనుచేసి చూడు".

నంబరు డయలుచేయగానే కొంచెం బొంగురుగా వున్న కంఠం 'హలో' అంది. అత్తయ్యగా గుర్తించాను. "నోటికొచ్చినట్టల్లా మాట్లాడి హద్దుమీరడం ఏం బావుండదనుకుంటాను. కొంచెం మర్యాదగా మాట్లాడడం నేర్చుకోమనండి. మీ అమ్మాయి చేయి పట్టుకోవలసిన అగత్యం నాకేం పట్టలేదు." నా కోపం తారాస్థాయినందుకుంది.

"ఎవరూ చక్రరావా! ఒక్క క్షణం శాంతించు నాయనా, ఇప్పుడెవరేమన్నా రని" ఆవిడ అనునయంగా అడుగుతోంది.

"ఇంకెవరు–మీ ఆయనగారు!" అంతెత్తున లేచాను. ఒక్క క్షణం నిశ్శబ్దం. వెంటనే తెరలు తెరలుగా పడీపడీనవ్వుతోందావిడ.

"మీ మామయ్య ఏదో అర్జంటు పనుందంటూ హైదరాబాద్ వెళ్ళారు నిన్న సాయంత్రం బస్సులో. ఎల్లుండిక్కానీ రావడానికి వీలుపడదన్నారు. నీకు ఫోను చేసింది మా 'స్వర్ణ'. అప్పుడప్పుడూ అబ్బాయిల కంఠాల్ని అనుకరిస్తూ ఫోన్లుచేసి స్నేహితురాళ్ళను ఏడిపిస్తూ వుండడం దానికి అలవాటు. ఏమీ అనుకోకు నాయనా. నేను మందలిస్తాలే" అని ఫోన్ పెట్టేసిందావిడ.

తరువాత రెండు నెలల పదమూడు రోజులకు మామయ్య కాస్తా 'మావగారు' అయికూచున్నాడు. ఇప్పటికీ అడపాదడపా వీధిగుమ్మం దగ్గర్నుంచి మా ఆఫీసర్ కంఠాన్ననుకరిస్తూ పిలిచి నా ప్రాణాలు తోడేస్తూంటుంది సుమండీ!

—పాట్నీడి చక్రరావు